# పరిధి

"పార్వతీ! ఏమిటది? భాగవతమేనా?"

ప్రశ్నవిని ఉలిక్కిపడి, తలెత్తిచూచింది పార్వతి. గుమ్మాని కడ్డుగా రెండు చేతులూ ఆన్చి, పార్వతిని ఆపాద మస్తకం మింగేలా చూస్తున్నాడు విశ్వం.

"ముందు వచ్చి కూర్చోండి. కాఫీ తాగుదురుగానీ!" కుర్చీలోంచి లేచి చిరునవ్వు నవ్వుతూ, ఫ్లాస్కూ, గ్లాసూ తెచ్చింది పార్వతి.

విసురుగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు విశ్వం. "రేపట్నుంచీ భజనచెక్కలు కూడా పట్టుకూర్చో!"

భర్త, భాగవతం పుస్తకాన్ని విసరికొట్టే పోజ్‌లో వుండటం గమనించిన పార్వతి, చప్పున ఆ పుస్తకాన్ని తీసేసింది టీపాయ్ మీదినుంచి.

"ముందా కాఫీ తాగండి. చల్లారిపోతాయ్!" అంది మాట మారుస్తూ!

"హూఁ కాఫీ! ముందీమాట చెప్పూ.......నేను నీ భర్తను...అవునా?" అన్నాడు విశ్వం.

"కాదన్న దెవరు?" మరోసమయంలో అయితే పార్వతి కొంటెచూపులు విశ్వాన్ని కవ్వించేవే! కానీ ఈరోజు అతగాడిలో కోపాన్నే రేపుతున్నాయి.

“కదామరి ? నేను చెప్పిన పని చెయ్యవలసినదానివి, నే చెప్పినట్లు నడుచుకోనవలసినదానివి. కదా !”

“చిన్న సవరణ! నా వ్యక్తిత్వానికి భంగకరం కాకుండా, మీరు చెప్పినవన్నీ చెయ్యటంలో నా కెలాటి అభ్యంతరమూ లేదు !” పార్వతి నవ్వు పెదాలచాటున అణుచుకుంటోందనటానికి చిహ్నంగా ఆమె గులాబి చెక్కిళ్లు మరింతగా కందిపోయి, చిన్ని పెదవులు ముద్దుగా అదురుతున్నాయి !

“వ్యక్తిత్వమా ? ఇప్పుడు నీ వ్యక్తిత్వానికేం భంగకరంగా వున్నాయి నే చెప్పిన పన్లు ? ఆ వెధవ ఎర్రరాళ్ళ దుద్దులు తీసేసి, చక్కగా ముత్యాల రింగులో, లోలక్కులో పెట్టుకోమన్నాను...ఊహుఁ వినలేదు ! ఆ వెధవ నేతచీరెలు మానేసి, నైలాన్ చీరె, బ్లౌజూ వేసుకోమన్నాను. ఊహూఁ వినలేదు ! ఒక జడ మానేసి, చక్కగా రెండు జడలో, ముత్యాలూ మువ్వలూ కూర్చిన శిగో అమర్చుకోమన్నాను... అందుకూ కాదంటున్నావ్...” విశ్వం రుసరుసలాడిపోతున్నాడు.

కిలకిలనవ్వింది పార్వతి !

నిజంగానే కోపం వచ్చింది విశ్వానికి ! “నా మాటలు నీ కంత నవ్వుగా తేలిగ్గా వున్నాయా ?” అన్నాడు పార్వతి దగ్గరగా వస్తూ !

“కాకపోతే మరేమిటండీ ? చక్కగా వుండే ఈ నేత చీరెలూ, జాకెట్లలో వుండే అందం మరే బట్టల్లో వుందీ ? సాధారణ గృహిణులుండే తీరులో జుట్టును జడగానో, చుట్ట

గానో చుట్టుకోకుండా, శిగలూ, తెగలూ అమర్చుక శిఖండిలా తయారు కమ్మన్నారా? అసలు ఆ నైలాన్ వగైరా ట్రాన్స్పరెంట్ బట్టలు కట్టుకొని పదిమందిలోకి వచ్చే స్త్రీలను చూస్తుంటే, ఆడదాన్ని నామటుకు నాకు జుగుప్స కలుగుతుంటుంది!"

"అవునవును! అలా బయటికి తలపెట్టిచూడు! నీలా నేతచీరెలు కట్టుక పందొమ్మిది వందల పది సంవత్సరం తాలూకు అమ్మమ్మల్లా కనిపించే అమ్మాయి లెవరేనా సెర్చిలైటువేసి వెదికినా కన్పిస్తారేమో! చక్కగా నైలాన్‌లు ధరించి..."

"ఆ బట్టలు ధరించేవారు ఓ విధంగా నిర్వికారులై వుండాలని నా భావం! ఆత్మవేరు, శరీరం వేరు అనే తత్వమై వుండాలి వారిది..."

పార్వతి మాటలు పూర్తికాకుండానే విశ్వం ఛర్రుమన్నాడు.

"అసలు నీతో వాదించటానికి క్కాదు...అసలింతకూ నే చెప్పినట్లు వింటావా వినవా? నే తెచ్చిన బట్టలు ధరించి, నాతో సినిమాకు వస్తావా రావా?" నిక్కచ్చిగా అడిగాడు విశ్వం!

"రెండోపని అంటే, మీతో సినిమాకు రావటం మాత్రం భేషుగ్గా చేస్తాను...కానీ మొదటిపని, అంటే మీరు మరుక్కవచ్చిన ఆ దేవతా వస్త్రాలు ధరించి మాత్రం నేను

మీ వెంట బయటికి రాను. కావలిస్తే, రాత్రికి మీ మోజు తీరేలా ధరిస్తాను...సరా ?"

"అంతేనా ?" విశ్వం పళ్లు కొరుక్కున్నాడు...

"ఊఁ !"

"అయితే కాచుకో! సత్యాగ్రహం మొదలెట్టేస్తాను !"

"ఏం చేస్తారేమిటి ?" నవ్వుతూ అడిగింది పార్వతి.

"నీతో మాట్లాడటం మానేస్తాను ! ఇంట్లో భోజనం మానేస్తాను. సహాయ నిరాకరణోద్యమం ప్రారంభిస్తాను !"

"భలే ! భలే ! అచ్చు గాంధీమహాత్ముని అడుగు జాడల్లో నడుస్తానంటారు ! అలాగే ! ఈ ఇంట్లో మనిద్దరం మినహా మరో ప్రాణి అంటూ లేదు కాబట్టి, మీరు నాతో గాక, గోడలతో గొబ్బెలతో ఎలా సంభాషిస్తారో, చూచి ఆనందిస్తాను !"

"నీకు ఎగతాళిగా వుంది కదూ ? సర్లే !" విసురుగా వెళ్ళిపోయాడు విశ్వం !

వెళ్తున్న భర్తకేసి చూస్తూ నవ్వుకుంది పార్వతి.

* * * *

మూడురోజులు గడిచిపోయాయి. ఆరోజు సాయంత్రం దిగాలుపడి, గోడ కానుకుని కూర్చునివుంది పార్వతి ! [illegible]టి మనస్సు మథనపడుతోంది. విశ్వం పంతం సంగతి [illegible]

వరకూ తెలీదు! నవమన్మధునిలావుండే విశ్వం… ఇంతటి మంకుతనం దాగివుందని, మొదటిసారిగా ఆమె తెలుసుకుంది.

ఇంతక్రితం ఎన్నోమార్లు విశ్వం "నేను సత్యాగ్రహం చేస్తాను పార్వతీ!" అనటమూ, ఓ పూట మాట్లాడకుండా బిగుసుక్కూర్చోవటమూ, మళ్ళీ తనంతతానుగా "అబ్బబ్బ! నీతో మాట్లాడకుండా ఎలావుండను ర్వతీ? అంటూ తన దీక్ష ఉపసంహరించుకోవటమూ, గాయి. తనూ నవ్వుకునేది. అంచేతే, మొన్న అంత ధీమాగా "ఊఁ, సత్యాగ్రహం చెయ్యండి!" అంది ఎగతాళిగా! విశ్వం నిజంగానే మంకుపట్టు పట్టాడీసారి. ఈ మూడు రోజులుగా, విశ్వం తనతో ఒక్కమాటయినా పలుకటంలేదు! హోటల్లో భోజనం చేస్తాడు…సాయంత్రం బాగా టి పడింతర్వాత ఇంటికి వస్తాడు…ఇంట్లో మరో ప్రాణి వుం ఆలోచన కూడా లేనంత ముభావంగా గదిలో పడుకుంటాడు! తనకు శరీరం తగులుతుందేమోనన్నంత బరువుగా, గోడవేపు తిరిగి పడుకుంటాడు.

అమ్మయ్యో! ఇలాగే సాగితే? ఇంకేముందీ? తను విశ్వంతో మాట్లాడకుండా, అతగాడి మధురస్పర్శ లేకుండా బ్రతగ్గలదా? ఊహూఁ! అస్తమానూ "పార్వతీ! పార్వతీ!" అంటూ తియ్యగా చెప్పే అతగాడి కబుర్లు వినకుండ తను జీవించగలదా? ఊహూఁ!

తనకు మాత్రం ఇంత పంతమెందుకు? భర్త కంత అలంకరణ తనెందుకు చేసుకోకూడదు? తన